



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు 12


# రూ. 57 కోట్లతో మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి

▶▶ భూములు కోల్పోతున్న ప్రతి -రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

▶▶ కల్వకుర్తికి దీటుగా ఆమనగల్లు అభివృద్ధి-నేడు 10 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధి కి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్లు మునిసిపాలిటీ లో 32 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నేడు గురువారం 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి శంకు స్థాపనలు చేపట్టనున్నట్లు వివరించారు. మిగతా 2లో

# ఏసీబీ వలలో మండల వ్యవసాయ శాఖ అధికారి భూపతి జయశంకర్....

**రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన మోమిన్ పేట్ ఏవో**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):యాభై వేల రూపాయల లంచం తీసుకుంటూ వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల వ్యవసాయ శాఖాధికారి భూపతి జయ శంకర్ ఎసిబి అధికారులకు బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఉమ్మడి రంగా రెడ్డి ఎసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మోమిన్ పేట మండలంలో నూతనంగా ఫర్టిలైజర్ షాప్ పెట్టుకోవడానికి అనుమతులు ఇవ్వడానికి మండల వ్యవసాయ శాఖాధికారి భూపతి జయ శంకర్ లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. కాగా బాధితుడు అంత ఇచ్చుకోలేను అని ఏవో కు తెలపగా మొత్తం 75 వేలకు ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. మొదటి విడతలో 50 వేల రూపాయలు , మిగతా 25 వేలు తర్వాత ఇచ్చేందుకు ఇద్దరూ మాట్లాడుకున్నారు.ఒప్పందంలో భాగంగా బాధితుడు బుధవారం 50 వేల రూపాయల లంచం డబ్బులను భూపతి జయ శంకర్ కు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు ఏవో భూపతి జయ శంకర్ ను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# డంపింగ్ యార్డుగా మారిన క్రీడా ప్రాంగణం

- వృధాగా మారిన ప్రభుత్వ నిధులు



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 24): క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం కాస్త డంపింగ్ యార్డుగా మారింది. వివరాల్లోకి వెళితే... కొందుర్గు మండల కేంద్రంలో సేకరించిన చెత్తను వేసేందుకు గాను చెక్కలోనిగూడెం వెళ్లే దారి పక్కన డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. కొన్ని నెలల తరువాత అప్పట్లో కురిసిన వర్షాలకు మిగతా 2లో

ఇంట్లోకి దూరి కారం పొడితో దాడి చేసి

# నవ వధువు కిడ్నాప్



- సినీ స్టైల్లో నవవధువును కిడ్నాప్ చేసిన వధువు కుటుంబసభ్యులు
- కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం రేపిన ఘటన

3 లో

## అగ్నికి ఆహ్వానం పలుకుతున్న

# ప్లాస్టిక్ గోదాములు

▶▶ అనుమతులు ఉండవు-నిబంధనలు పాటించరు

▶▶ జల్‌పల్లి ప్లాస్టిక్ గోదాములో అగ్ని ప్రమాదం

▶▶ అగ్ని ప్రమాదాలకు కారణమవుతున్న గోదాములపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): జల్ పల్లి మున్సిపాలిటీ, ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ప్లాస్టిక్ గోదాములు అగ్నికి ఆహ్వానం పలుకుతున్నాయి. మిగతా 2లో

# మేడ్చల్ కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**తహసీల్దార్ల యూనియన్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 24):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం బుధవారం బతుకమ్మ సంబరాలతో సందడిగా మారింది. తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తి ప్రతిబింబించే బతుకమ్మ పండుగను జిల్లా యంత్రాంగం, తహసీల్దార్ల యూనియన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% "బతుకమ్మ ప్రకృతిని కాపాడే పండుగ. తంగేడు, తీరు, రుద్రాక్షాలు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో బతుకమ్మను పేర్చి వాటిని నీటిలో సమర్పించడం పర్యావరణ పరిరక్షణకు ప్రతీక. ఈ పండుగ తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తుంది" అన్నారు. మిగతా 3లో

అగ్నికి ఆహ్వానం పలుకుతున్న

# ప్లాస్టిక్ గోదాములు



**మొదటిపేజీ తరువాయి...** ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో మున్సిపల్ అనుమతులు లేకుండా, కనీసం సొసైటీ అనుమతులు కూడా లేకుండా, గృహ నివాసాల మధ్య అక్రమంగా కొంతమంది, ప్లాస్టిక్ గోదాములను ఏర్పాటు చేసుకొని అందులో ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. మధుబన్ కాలనీకి చెందిన శేషు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ఓ ప్లాస్టిక్ గోదాము ఏర్పాటు చేసుకున్నాడు. అందులో ప్లాస్టిక్స్ స్క్రాప్ ఉంచి, ప్లాస్టిక్ చిప్స్ తయారు చేస్తుంటాడు. అయితే బుధవారం ఉదయం 4 గంటల సమయంలో ప్లాస్టిక్ గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలు ఎగేసి పడే సమయంలో దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ విషయాన్ని స్థానికులు పహాడీ షరీఫ్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్లాస్టిక్ కావడంతో గోదాం పూర్తిగా ఖాళీ బూడిదయ్యింది. అయితే వాటికి సంబంధించిన యజమానులు మున్సిపల్ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కనీసం ఫైర్ సేఫ్టీ నిబంధనలు కూడా పాటించకుండా, దందాలు కొనసాగిస్తూ, మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. అసలే ప్లాస్టిక్ చిన్న పొరపాటు జరిగిన పెద్ద ప్రమాదమే జరుగుతుందన్న విషయాలను లెక్కచేయకుండా ఇలాంటి అగ్ని ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో కొన్ని వందల ప్లాస్టిక్ గోదాములు ఉన్నాయని,ఇలాంటి ప్లాస్టిక్ గోదాముల వలన స్థానిక ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఆస్తి నష్టం 8 లక్షల వరకు జరిగిందని గోదాం యజమానులు తెలియజేశారు. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వెలసిన, ప్లాస్టిక్ గోడౌన్లపై, ప్లాస్టిక్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ ప్రజలు కోరుతున్నారు.

### మామిడిపల్లి శ్రీ బాలాజీ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

**"కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మామిడి పల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రత్యేకంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ వేడుకలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్, మంకాల భాస్కర్, కుమ్మరి చెన్నయ్య, ఇసంపల్లి రాజు, అదిల్ల రజినీకాంత్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కళ్యాణోత్సవం స్థానిక భక్తులతో కళకళలాడింది, అని అన్నారు.

# డంపింగ్ యార్డుగా మారిన క్రీడా ప్రాంగణం






**మొదటిపేజీ తరువాయి...** డంపింగ్ యార్డు రేకులు గాలికి ఎగిరిపోవడంతో, డంపింగ్ యార్డు కూలిపోయింది. దీంతో రెండో డంపింగ్ యార్డు నిర్మాణం కోసం 2020లో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో భాగంగా 2.50లక్షలు మంజూరు కాగా, మండల కేంద్రం శివారులోని స్కాన్ పరిశ్రమ వెనకాల 20 గుంటల భూమిలో డంపింగ్ యార్డును 2.14లక్షలతో ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ట్రాక్టర్ ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో వేసేవారు. కొందుర్గు మండల కేంద్రానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కావడంతో, ఆ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు స్కాన్ పరిశ్రమ వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని విద్యాశాఖ వారికి అప్పగించారు. దీంతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను ఆ స్థలంలో ఏర్పాటు చేసేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత సంవత్సరం అక్టోబర్‌లో శంఖుస్థాపన చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 16ఎకరాల 20 గుంటల భూమిని కేటాయించారు. తాజాగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పనులను ఆగస్టులో నెలలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, స్కాన్ పరిశ్రమ పక్కనే ఉన్న డంపింగ్ యార్డును కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కేటాయించారని, సదరు కాంట్రాక్టరు సిబ్బంది తెలుపడంతో, మండల కేంద్రంలో సేకరించిన చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కానీ అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో చెత్తను తాత్కాలికంగా మండల కేంద్రం శివారులో, గంగన్నగూడెం వెళ్లే దారిలో ఉన్న క్రీడా ప్రాంగణం స్థలంలో వేస్తున్నారు. క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం వృథాగా మారడంతో, ఆ స్థలంలో మండల కేంద్రంలో సేకరించిన చెత్తను వేస్తున్నారు. దీంతో క్రీడా ప్రాంగణం కాస్త చెత్త డంపింగ్ యార్డుగా మారింది. చెత్తను వేస్తున్న స్థలానికి కొద్ది దూరంలో ఉన్న ఓ రాయికి అంజనేయస్వామి విగ్రహం ఉంది. చెత్తను వేసే స్థలాన్ని పరిశీలించాల్సిన అధికారులు అవేమి పట్టించుకోకుండా, అక్కడ వేయండని సిబ్బందికి సూచించడంతో వారు ఎక్కడంటే అక్కడే చెత్తను వేస్తున్నారు. చెత్తను వేయడానికి ముందుగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు రేకులు గాలికి ఎగిరిపోవడంతో, రెండో డంపింగ్ యార్డును స్కాన్ పరిశ్రమ వెనకాల ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండో డంపింగ్ యార్డు స్థలాన్ని ఇంటిగ్రెటెడ్ పాఠశాలకు కేటాయించడంతో, చెత్తను అక్కడ వేయడం బంద్ చేసి, తాత్కాలికంగా క్రీడా ప్రాంగణంలో వేస్తున్నారు. రెండు చెత్త డంపింగ్ యార్డుల ఏర్పాటు కోసం దాదాపు 4లక్షల ప్రభుత్వ నిధులు ఖర్చు అయ్యాయి. క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం మరో రెండు లక్షలు ఖర్చు అయ్యాయి. మొత్తం రెండు డంపింగ్ యార్డులకు, ఒక క్రీడాప్రాంగణానికి కలిసి దాదాపు 6లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులను వ్యయం చేశారు. ఇంత చేసినా, ప్రస్తుతం కొందుర్గు మండల కేంద్రంలో సేకరించిన చెత్తను వేసేందుకు స్థలం లేకుండా పోయింది. క్రీడా ప్రాంగణంలో చెత్తను వేయకుండా, దానిని క్రీడా కారులకు అనుగుణంగా మార్చాలని, అలాగే ఉన్నతాధికారులు స్పందించి ముచ్చటగా మూడో సారి కొందుర్గు మండల కేంద్రంలో మూడో డంపింగ్ యార్డును భవిష్యత్తులో మార్చని స్థలంలో ఏర్పాటు చేయాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపిడివో అనురాధను వివరణ కోరగా మండల కేంద్రంలో డంపింగ్ యార్డుకు ప్రస్తుతం స్థలం లేదని, అనువైన స్థలం కోసం తహాశీల్దార్‌తో మాట్లాడి,డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తామని అన్నారు.



# రూ. 57 కోట్లతో మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి



నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మరో 15 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 57 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కి కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలే బీజం వేసి అలైన్మెంట్ చేశారన్న విషయాన్ని రైతులు, ప్రతిపక్షాలు గుర్తించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. వారి ప్రభుత్వాలే మంజూరు చేసి వారే కుట్రతో రైతులలో అపోహలు సృష్టించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణంలో సన్న, చిన్న కారు రైతులు భూములు కోల్పోతున్నారని వారు నష్టపోకుండా వారికి న్యాయం జరిగే వరకూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేసి రైతులకు అన్యాయం చేయవద్దని హితవు పలికారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం.... ఆమనగల్లు మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 32 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులూ ప్రారంభించినట్లు వివరించారు. నగరాల అభివృద్ధిలో భాగంగా కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీలకు మరో 15 కోట్ల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి మునిసిపాలిటీకి దీటుగా ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు , ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ సమస్యను రెండు నెలల్లో పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు పట్టణంలోని దేవాలయాలలో ప్రతిష్టించిన దుర్గామాత కు ఆయన ప్రత్యేక పూజలు చేశారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శంకర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మా నయ్య,వసుపల శ్రీశైలం, మాజీ ఎంపీ అనిత విజయ్,గుర్రం కేశవులు, బిచ్చ నాయక్, కృష్ణ నాయక్, శ్రీశైలం, విజయ్, శ్రీనివాస్, బాబా, పరమేష్, నాసర్, తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో నేడే మెగా శ్రమదానం



యాచారం, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 24): మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. నంది వనపర్తి జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మెగా శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యదర్శి పిలుపునిచ్చారు.

# ఇంట్లోకి దూరి కారం పొడితో దాడి చేసి నవ వధువు కిడ్నప్







వరుడు ఇంటివద్ద కారం పొడితో పడి ఉన్న దృశ్యం

కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 24): కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సంపల్లిలో సినీమా స్టైల్లో నవవధువును వధువు కుటుంబసభ్యులు కిడ్నాప్ చేశారు. ప్రేమించి పెళ్లిచేసుకున్న వరుడు కుటుంబసభ్యులపై కర్రలు, కారంపొడితో దాడి చేసి కారులో వదువును తీసుకుపోయారు. నర్సంపల్లి గ్రామంలో జరిగిన సంఘటన ప్రశాంతంగా ఉన్న కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కసారిగా సంచలనం రేపింది. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. తమ కుమార్తె ఇష్టం లేని పెళ్లి చేసుకుందని ఆగ్రహించిన అమ్మాయి బంధువులు జలగం బాల్ నర్సింహ కుటుంబసభ్యులు పెళ్లికొడుకు ఇంటిపై దాడి చేశారు. కారులో వచ్చి వధువును ఇంట్లో నుండి లాకెళ్లారు. తమ కుమార్తెను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని ఆరోపిస్తూ ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ విషయంపై కీసర పోలీసులు సంఘటన స్థలంకు చేరుకొని విచారణ చేపట్టి పూర్తి వివరాలను ఇలా తెలియజేశారు... నర్సంపల్లి గ్రామానికి చెందిన జలిగం శ్వేతా(23), జలిగం ప్రవీణ్ (25)లు గత 3నెలల క్రితం ప్రేమించి ఆర్యసమాజ్ లో వివాహం చేసుకున్నారు. వదువరులు నివాసాలు గ్రామంలోని ఒక్కే కాలనీ, ఒక్కే కుటుంబం చెందిన వారు కావడంతో ఇరుపక్షాలకు కౌన్సిలింగ్ ఇచ్చి కీసర పోలీసులు పంపించారు. అక్కడి నుండి వేరే ప్రాంతానికి వెళ్లిన నూతన జంట నర్సంపల్లి గ్రామానికి ఈ మధ్య చేరుకొని వరుడు నివాసంలో ఉంటున్నారు. సమాచారం తెలుసుకున్న వధువు కుటుంబసభ్యులు ఒక్కసారిగా కారులో విచ్చేసి వరుడు కుటుంబసభ్యులపై కర్రలు, కారం పొడితో దాడి చేసి వదువును సినిమా స్టైల్ లో కిడ్నప్ చేసి తీసుకుపోయారు. ఈ మేరకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కీసర సిఐ ఆంజనేయులు తెలియజేశారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మతో డిఆర్వో, లా ఆఫీసర్ లు...

మొదటిపేజీ తరువాయి... నాలుగోరోజు 'నానబియ్యం బతుకమ్మ'ను తయారు చేసి, తహసీల్దార్ల యూనియన్ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది పాటలు, నృత్యాలతో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అందరితో కలిసి బతుకమ్మ ఆడారు. ఆయనతో పాటు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు వాణి రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వకీల్, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి,



**బతుకమ్మ తో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,,జిల్లా అధికారులు**

**ఆడుతూ పాడుతూ ముఖ్యాతిథులతో అదనపు కలెక్టర్, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు**

ఎస్‌డీసీఎల్ సూపరింటెండెంట్ మాలతి పాల్గొన్నారు. అలాగే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ట్రెసా అధ్యక్షుడు పి. సుధాకర్, కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ రామమోహన్, తహసీల్దార్లు సుచరిత (ఖాప్రా), వాణి రెడ్డి (ఉప్పల్), హసీన (మెడిపల్లి), రజనీ (ఘట్‌కేసర్) ఉత్సవాల్లో పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సంయుక్త, ప్రసన్నలక్ష్మి, నాగజ్యోతి, కిరణ్, రేణుకాదేవి, శశికళ, దివ్యా ప్రియదర్శిని, సుమలత, అనూష, సునీత తదితరులు కూడా హాజరయ్యారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం..

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ఎల్లయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజి ఎంపిటిసి ఆనందం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు కృష్ణారెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్మ శ్రీనివాస్, స్థానిక నాయకులు కృష్ణయ్య, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం సహాయనిధి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి




**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 24):**

మండల కేంద్రంలో యాలాలకు చెందిన అచ్చుకుంట్ల మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృషికి యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి తీసుకువచ్చిన వెంటనే దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 66 వేల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. అనంతరం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు 93 వేల రూపాయలు సహాయని అందించడం జరిగిందని ఉన్నారు. ఈ విధంగా నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు అనారోగ్యం పాలైన వారికి ఆర్థిక సాయం అందించడంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు....



**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 24):** మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ దేవీ అమ్మవారు పూజ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు పాల్గొన్నారు.మూడవ రోజు పూజ కార్యక్రమం లో కోలుముల రవీందర్ కుటుంబ సభ్యులు లతో పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో మాజి ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,మాజీ సర్పంచ్ శరణయ్య,పటేల్ లింగప్ప,జి రాములు,యు. నర్సింలు, ఏమ్ రాఘవేందర్,నరేష్,కె.రాజు ,దుర్గ మత కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు....



దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 24):మండలం లోని చెల్లాపూర్ గ్రామం లో నవరాత్రి ఉత్సవాలో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ దేవీ పూజ కార్యక్రమం లో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోట్ల హన్మంతు ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు లతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారి కృప గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ ,మాజీ జడ్పీటీసీ పకిరప్ప, వద్ది సంఘం యు.నర్సింలు,గడ్డం వెంకటప్ప, యు.దేవేందర్,దుర్గ కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్,ఏమ్.రాఘవేందర్,సుంకరి శ్రీనివాస్,ఏబీఎన్ రిపోటర్ హన్మంతు, ఆర్ మహేష్,కె.రాజు,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి విరిగిపడిన విద్యుత్ స్తంభాలు..



**మేడ్చల్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 24:**

ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని రావల్ కోల్ గ్రామంలోని సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రావల్ కోల్ గ్రామంలోని లోకేష్ కంపెనీ వద్ద హరితహారంలో నాటిన భారీ వృక్షం విరిగి విద్యుత్ తీగలపై పడడంతో లెవెన్ కె.వి విద్యుత్ స్తంభాలు రెండు విరిగి కింద పడిపోయాయి, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం వల్ల రావల్ కోల్ గ్రామానికి మంగళవారం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న లైన్ మెన్ అశోక్ మరునాడు ఉదయం హుటాహుటిన మరమ్మతులు చేపట్టి విరిగిన స్తంభాల స్థానంలో కొత్తవి నాటి విద్యుత్ పునరుద్ధరించడం జరిగింది. తక్షణమే స్పందించిన విద్యుత్ అధికారులకు

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు : ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24)॰ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు మేలు జరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పలు దుకాణాలను సందర్శించి జీఎస్టీ తగ్గింపు వల్ల జరిగే ప్రయోజనాల గురించి వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని మోడీ జీఎస్టీ తగ్గించడం హర్షనీయమన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రోజువారీ వినియోగ వస్తువులు, చిరు వ్యాపారులకు ఎంతో లాభం చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గించడంతో ఆరోగ్యభీమా ప్రీమియం, టాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సిమెంట్, ప్లైవుడ్, అవసరమైన తదితర వస్తువులపై ధరలు తగ్గుతాయన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల వాహనాల కొనుగోలు పెరుగుతుందన్నారు. బీహార్ ఎన్నికల కోసమే జీఎస్టీ తగ్గించారని కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. జీఎస్టీ తగ్గింపుతో భారం పెరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఒకే పన్ను విధానం ఉండాలని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తీసుకొచ్చిందన్నారు. దేశ ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించేలా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం చాలా కీలకమని, మధ్యతరగతి, చిరు వ్యాపారులు ఊపిరి పీల్చుకోగలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యమన్నారు. దేశాన్ని ముక్కలుగా విడగొట్టేందుకు రాహుల్‌గాంధీ ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. వ్యాపార సౌలభ్యం కోసం కేంద్రం తీసుకొస్తున్న పథకాలను ప్రజలకు వివరించి మరింత అవగాహన కల్పిస్తామన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జి. వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్, బీజేవైఎం మండల కన్వీనర్ పత్తి సత్యనారాయణ, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్‌రామ్‌రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షులు క్రిష్ణగౌడ్, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్‌ఖన్నా, నాయకులు సామ క్రిష్ణారెడ్డి, క్రిష్ణ, క్రిషమోహన్ తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు ఐక్యపోరాటాలే శరణ్యం

- 26న కందుకూరులో జరిగే టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి
- విలేకరుల సమావేశంలో టిడబ్లుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంగెం ఆంజనేయులు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24):సంఘటితంగా ఉందాం జర్నలిస్టుల ఐక్యతను చాటుదామని టిడబ్లుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంగెం ఆంజనేయులుగౌడ్ అన్నారు. ఈనెల 26న రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో జరిగే టిడబ్లుజెఎఫ్ జిల్లా తృతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధవారం సీనియర్ జర్నలిస్టు భవాని వేణుగోపాల్, జిల్లా, మండల టిడబ్లుజెఎఫ్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు, నైతిక విలువల పరిరక్షణపై చర్చకు మహాసభ వేదికగా నిలుస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యల భద్రత, హక్కులు, వేతనాల సాధన, ఉద్యోగ భద్రత, వృత్తి నైతికత, సమాజంపై బాధ్యతల పరిరక్షణ తదితర అంశాలను చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుపేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని జర్నలిస్టులు భారీగా తరలిరావాలని ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఉద్యోగ భద్రత కార్డులు తదితర డిమాండ్లను నెరవేర్చుకునే దిశగా జర్నలిస్టులంతా ఐక్యంగా



ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు భూషమోని రమేష్, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు జవ్వాజి మధుసూదన్ గౌడ్, జాండగూడెం శ్రీనివాస్ గౌడ్,బంటారం బాలరాజు గౌడ్, విష్ణుకుమార్ గౌడ్, ఆనంద్ గౌడ్,మజీద్, సందీప్ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు అంబటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట తండాలో పోషకాహార- వారోత్సవాలు

**-షాద్ నగర్ ఐ సి డి ఎస్. సూపర్ వైజర్ గీతా**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:24): మండల పరిధిలోని చింతకుంట తండా బుధవారం నాడు పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగింది. షాద్ నగర్ ఐ. సి డి ఎస్. సూపర్ వైజర్ గీతా మాట్లాడుతూ గర్భిణీ దాల్చిన ప్రతి స్త్రీ మూర్తి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికీ ఉంటుందని అమే తెలిపారు. గర్భిణీలు ఆహారము తీసుకునేటప్పుడు కచ్చితంగా చిరుధాన్యాల ను కలుపుకొని భోజనం చేయాలి అని ఆమె తెలిపారు. గర్భిణీలు, చిన్నారుల ఆహారంలో ప్రతిరోజూ భోజనంలో చిరుధాన్యాలు ఉండేట్టు చూసుకోవాలి అని సూపర్ వైజర్ గీతా అన్నారు. ఈ పోషకాహార వారోత్సవాలు దాదాపు వెయ్యి రోజుల పాటు ప్రణాళికలు రూపొందించారు అని ఆమె తెలిపారు. గర్భిణీలు ఆహారము తీసుకునేటప్పుడు కచ్చితంగా చిరుధాన్యాలు ఉండేట్టు చూసుకోవాలి అని సూపర్ వైజర్ గీతా తెలిపారు. ఇలా రోజు భోజనం చేస్తే పుట్టబో ఏ పిల్లల భవిషత్ బంగారు బాట వేసినట్టేనని అమే తెలిపారు. గర్భం దాల్చిన నాటి నుండి పిల్లలు పుట్టిన రెండు సంవత్సరాలు. వచ్చేవరకు నేను మీకు చెప్పినవన్నీ పాటించాలని అమే సూచించారు. పోషకాహారం తో రక్తహీనతను అధిగమించ వచ్చు అని ఆమె తెలిపారు. ఆకుకూరలతో పాటు కూరగాయలు, పాలు, పండ్లు, రోజు విధిగా తినాలని అమే తెలిపారు. అనంతరం సూపర్ వైజర్ గీతా, అంగన్వాడీ టీచర్లు బతుకమ్మ పండుగ లో పాల్గొ నీ పాటలు పాడిన గ్రామ మహిళల తో పాటలు పాడి నందుకు నాకు ఎంతో సంతోషం కలిగిస్తుందని సూపర్ వైజర్ గీతా తెలిపారు ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్లు సోనా, ప్రమిలా, శోభారాణి, పుస్పా, వాసంత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎంతో విలువవైన సేవ పారిశుద్ధ్య కార్మికులది- బందె ప్రతాప్ రెడ్డి

యాచారం, మేజర్ న్యూస్(సెప్టెంబర్24): ఊరు నిద్ర లేవకముందే, గ్రామాన్ని పరిశుభ్రం చేయు పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని, వారి సేవకు వెల కట్టలేమని కుర్మిద్ద గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. దసరా పండుగ కానుకగా తన వంతు చిరు కానుక గా కార్మికులకు వస్త్రాలు అందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందె కిషన్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బందె మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు గొట్టే మల్లేశ్ యాదవ్, జంగిలి రమేష్, సిబ్బంది, పాల్గొన్నారు.



## క్షేత్ర సహాయకుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

**ఎంపీడీవో సరితకు వినతిపత్రం**



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 24): జాతీయ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలని క్షేత్ర సహాయకులు ఎంపీడీవో సరితకు వినతిపత్రం అందించారు. బుధవారం మండల క్షేత్ర సహాయక సంఘం అధ్యక్షులు పాపగల్ల యాదయ్య ఆధ్వర్యంలో మండల ఉపాధి హామీ పీవోకు లేఖరాస్తూ... గత మూడు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని,దసరా పండుగ దృష్టిలో ఉంచుకుని వేతనాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామాలలో కూలీలకు గత మూడు నెలల నుండి డబ్బులు రాక పనికి రావడం పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బండ వెంకటేష్,సభ్యులు సత్యం,టి.నర్సింహ, శేఖర్, ఎం.యాదయ ఎస్.రాములు, బి.రవి,వై.నర్సింహ, ఎం.రాములు,కె.పెంటయ్య, పి.గణేష్, ఏ.రాజేందర్,యు.నర్సింహ, యాదయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి.ఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీతమ్మ జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సతీమణి గీతమ్మ పుట్టినరోజు వేడుకలను రేవంత్‌మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసీఫ్‌అలీ, జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా గీతమ్మ చిత్రపటం వద్ద కేక్ కట్‌చేసి ప్రజలకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల సుధాకర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మొక్తాల కృష్ణయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి నాయకులు హుస్సేన్, తిరుమలాచారి, వంశీ, గోవింద్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మారెపల్లి శివగౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు దాతల విరాళాలు





కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయతలపెట్టిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు దాతలు విరాళాలు అందజేశారు. రజక సంఘం నాయకుల కోరిక మేరకు మండలంలోని కొండారెడ్డిపల్లికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు పల్లె ఆనంద్‌కుమార్ రూ.21 వేలు, బీఆర్ఎస్ మండల నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ. 5,116 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చాకలి యాదయ్య, నర్సింహ్మా, రవి, సాయిలు, రాజు, శ్రీను, సత్యం, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# హన్మాపూర్ గ్రామాన్ని శంకర కంటి ఆసుపత్రి దత్తత

- 16 గ్రామాలల్లో క్యాంపులు ...
- 800 మందికి కంటి ఆఫరేషన్‌లు ...
- 6000వేల మందికి కంటి పరీక్షలు
- తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు



పెద్దేముల్ మండల హన్మాపూర్‌లో కంటి పరీక్షలు చేస్తున్న వైధ్యులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః

ప్రతి పేద కుంటుబానికి మెరుగైన వైధ్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయించడం జరుగుతుందని తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని హన్మాపూర్ గ్రామంలో యల్‌యన్‌ఆర్ యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైధ్య శిభిరాన్ని ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజక వర్గంలో ఇప్పటి వరకు 16 క్యాంపులు ఏర్పాటు చేసి 800ల మంది నిరుపేదలకు కంటి ఆఫరేషన్‌లు చేయించడం జరిగిందన్నారు. అంతేగాకుండా పలు గ్రామాలల్లో 6000వేల మందికి కంటి పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ప్రతి పేద కుంటుబానికి మెరుగైన వైధ్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో గ్రామాలల్లో ఉచిత కంటి వైధ్య శిభిరాలతో పాటు, ఆపరేషన్‌లు చేయడం జరుగు తుందని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు. యల్‌యన్‌ఆర్ యువజన సంఘం అధ్వర్యలో చేపడుతున్న శిభిరాలు మరువలేని వన్నారు. కనీసం ఓ చిన్న కంటి ఆఫరేషన్ చేయించాలన్న సుమారు రూ.30 నుండి రూ.50 వేలు ఖర్చుతో కుడుకున్న పని అని, ఉచిత వైధ్య క్యాంపు ద్వార వందలాది పేదలకు ఉచిత కంటి ఆఫరేషన్‌లు చేయించడంతో పేదలు లోంక నర్సిములు సేవలు ఎన్నడు మరువలేదని పలువురు తెలియచేశారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన కంటి వైధ్య శిభిరంలో సుమారు 150 మందికి పైగా మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 30మందిని ఆఫరేషన్‌కు గుర్తించి వారిని కంటి ఆఫరేషన్ కోసం హైద్రాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు. ప్రతి నిరుపేదఅందత్వంతో ఇబ్బందులు పడకుండ ఉండటానికి గ్రామాల్లో యన్‌యన్‌ఆర్ యువసేన అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు ఐదు నెలల ఇప్పటి వరకు 800 మందికి ఉచితంగా కంటి ఆఫరేషన్‌లు చేయించడం జరిగిందన్నారు. హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైధ్య శిభిరంలో ఉచితంగా కంటి ఆఫరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలల్లో శిభిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చుడాలన్న ఉద్దేశంతో యల్‌యన్‌ఆర్ యువసేన పనిచేయడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి గ్రామంలో యువసేనలో పనిచేయడానికి యువకులు మందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైధ్యులు హేమలత, హరీషిణి, సిబ్బంది విజయ్, హరిప్రిత్, గ్రామ పెద్దలు లోంక రాములు, వెంకటేశం, సీనీజర్ జర్నలీస్ట్ రాంచెందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.



రక్త పరీక్షలు చేస్తున్న వైధ్యులు




వైధ్యులను సన్మానం చేస్తున్న లోంక నర్సిములు

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- 400 మందికి వైద్య పరీక్షలు..
- మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్
- వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మెగా వైద్య శిబిరంలో ఆరోగ్యపరీక్షలు చేసుకున్న రోగులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):**
కుల్కచర్ల మండల కేంద్రంలోని బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందనీ మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ ,జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ వైద్యుల ఆధ్వర్యంలో 400 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందులో 40 మందికి సాధారణ రక్త పరీక్షలు చేయడం జరిగింది. ముగ్గురు చిన్నారులకి పెరుగుదల లోపం మరియు 5 మంది గర్భిణులకు ఎనీమియా ఉందని గుర్తించి తాండూర్ ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ మెగా వైద్య శిబిరానికి కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరాల ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని అన్నారు. మండలంలో వైద్య శిబిరానికి విశేష స్పందన రావడానికి కృషిచేసిన మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, స్థానిక నాయకులు భరత్ రెడ్డి, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, జోగు వెంకటయ్య గౌడ్, ఘనపురం వెంకటయ్య, సత్యనారాయణ, ఆనందం, మొరా వెంకటయ్య, జంగయ్య, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బతుకమ్మ సంప్రదాయాలను కొత్తతరానికి అందించాలి

ఘట్ కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 24):

బతుకమ్మ పండుగ ఆచార సంప్రదాయాలను కొత్తతరం విద్యార్థులలో నాటడానికి ఊరూర బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నట్లు సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల సింగ్ తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ లో సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఊరూర బతుకమ్మ సంబురాలు కార్యక్రమంలో భాగంగా మహిళలకు బతుకమ్మ పండుగపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు వెండి నాణెం, చీరలను బహుమతులుగా అందజేశారు. బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని దాని ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు అందించటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి-1 కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మండల సమాఖ్య ఆధ్వర్యంలో
# ఘనంగా బతుకమ్మ సంబురాలు



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)**
కుల్కచర్ల మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంతోష, కోశాధికారి శ్రీలత, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డిల ఆద్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామ సంఘం నుండి వచ్చిన గ్రామ సంఘం అధ్యక్షురాళ్లతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పెట్టుకుంటూ బతుకమ్మ ఆటలు ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఎప్పీవో అధ్యక్షురాలు శ్రీదేవి, వివిధ గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షురాలు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్‌కి నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) :** విద్యావ్యవస్థలో సృజనాత్మకతకు తోడు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి ప్రతి సంవత్సరం శారదా ఎడ్యుకేషన్ సొసైటీ అందజేస్తున్న నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు ఈసారి ప్రతాప్ సిం గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎం.రవి కుమార్‌కు దక్కింది. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం పాఠశాలను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో రవికుమార్ విశేష కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేసినట్లు వెల్లడించింది. ఈ అవార్డు లభించడం పట్ల స్థానికులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం..
### కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న కేఎస్ఆర్ ట్రస్టు సభ్యులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):**
నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెంలో నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శరత్ కుమార్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో మాజీ సర్పంచ్, కేఎస్ఆర్ ట్రస్ట్ సభ్యుడు గండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్దయ్య, సత్తయ్య, బైండ్ల బాలకృష్ణ, రామచంద్రయ్య, గోపాల్, మొగులయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### ఎమ్మెల్యే కాలె యాదయ్య




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే కాలెయాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వాహకులు గౌండ్ల శివకుమార్, బి. ప్రదీప్ లు నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ బేక్స్ అండ్ కేక్స్ ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత వ్యాపార రంగంలో అడుపెట్టడం అభినందనీయమని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దని యువతకు సూచించారు. స్థానిక వ్యాపారాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. వినియోగదారులను ఆకర్షించేలా నాణ్యమైన పదార్థాలు వాడాలని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్‌లు మలిపెద్ది వెంకటేశంగుప్త, రెడ్డిశెట్టి మదు సూదన్ గుప్త, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు గౌండ్ల వెంకటయ్య, సత్తయ్య, శ్రీనివాస్, మహేందర్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, రాజు, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, న్యాయవాధి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

### మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) : మండలంలోని అజ్జిన తండా గ్రామంలో మంగళవారం సాయంత్ర మృతి చెందిన జర్పుల మంగి కుటుంబ సభ్యులకు అంత్య క్రియల కోసం మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ బుధవారం రూ. 5 వేలు ఆర్థిక సాయాన్ని అంద జేశారు. గ్రామంలో ఎవరు మృతిచెందిన అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాతి చంద్రయ్య, జర్పుల పెంటు, బద్దు, బోజ్యనాయక్, సిలివేరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటపల్లిలో దుర్గాదేవికి ఘనంగా పూజలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): కేశంపేట మండలం చింతకుంటపల్లిలో శ్రీదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి విరూపాక్షయ్య, మాజీ సర్పంచ్ పార్వతమ్మ, గ్రామస్థులు జంగయ్యయాదవ్, పంచాయితీ కార్యదర్శి మురళి, అమ్మవారి భక్తులు రమేష్‌యాదవ్, నరేష్‌యాదవ్, నర్సింలుగౌడ్, శ్రీహరి, నందకిశోర్, అక్షయ్‌చంద్రలతో పాటు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- 500 ఏళ్ల చారిత్రాత్మక శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం
- స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి పులకించిన భక్తజనం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్









జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లిలో అతి ప్రాచీనమైన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. నగర శివారు మాడిపల్లి గ్రామంలో సుమారు 500 ఏళ్ల చారిత్రాత్మక శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, స్వయంభు శ్రీ భూదేవి సమేతగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిగా వెలిసారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఉదయం బాల భోగము ఆవాహనము, బలిహారము నిర్వహించి, 11 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా, స్వామివారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. భక్తులు గోవింద నామ స్మరణలతో పులకించి పోయారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు శశిధర్ పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, కమిటీ సభ్యులు చీమలదారి చెన్నయ్య, గౌండ్యాల శేఖర్ ముదిరాజ్, ఎలుకపల్లి అనిత, కానుగుల భాస్కర్, గుర్జని రాధిక, అర్చకులు సుధీర్ కుమార్ వారిని ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో మామిడిపల్లి, పహాడీషరీఫ్, జల్ పల్లి, శ్రీరామ కాలనీ, కాటేదాన్, శంషాబాద్, మైలార్ దేవ్ పల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. మధ్యాహ్నం స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారిని మామిడిపల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధల నడుమ స్వామివారికి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్,దాతలు ఎడ్ల కృష్ణారెడ్డి, ఎడ్ల రఘువీర్ రెడ్డి, ఎడ్ల వాసుదేవారెడ్డి, దామోదర్ సచిన్ సోని, మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్, స్థానిక నాయకులు లాల్ విజయ్ గౌడ్, గుర్జని గణేష్ గౌడ్, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

# హైటెన్షన్ వైర్ల బాధిత రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకోవాలి

- కడ్తాల్‌లో 17వ రోజుకు చేరిన బీదర్ నుండి మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ బాధిత రైతుల దీక్షలు
- దీక్షా శిబిరాన్ని సందర్శించి రైతుల ఆందోళనకు సంఘీభావం తెలిపిన బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): రైతు సంక్షేమ ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కడ్తాల్ మండల కేంద్రంలో 17రోజులుగా బీదర్ నుండి మహేశ్వరం 765కెవి హైటెన్షన్ విద్యుత్ లైన్ బాధిత రైతులు ధర్నా చేస్తున్నా కనిపించడం లేదా అని బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి ప్రశ్నించారు.తప్పుడు అలైన్‌మెంట్‌తో ఏర్పాటుచేసే హైటెన్షన్ విద్యుత్ లైన్‌తో తమకు ఉన్న ఎకరా, అర ఎకరా భూములు కోల్పోయి తమ కుటుంబాలు రోడ్డున పడతాయని బాధిత రైతులు చేస్తున్న దీక్షలను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో బీదర్ నుండి మహేశ్వరం వరకు 765 హైటెన్షన్ విద్యుత్ ఏర్పాటును నిరసిస్తూ బాధిత రైతులు చేపట్టిన దీక్షలు బుధవారం 17వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతుల దీక్షలకు బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి సంఘీభావం పలికి మాట్లాడుతూ తమ భూములు కాపాడుకోవడానికి రైతులు శాంతియుతంగా దీక్షలు చేపడితే కనీసం కాంగ్రెస్ ప్రభుత్వ పక్షానా రైతుల ఇబ్బందులు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే రాకపోవడం విడ్డూరంగా వుందన్నారు.ప్రభుత్వం పట్టించుకోకపోతే జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సహకారంతో బాధిత రైతుల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని నింగ్యారి పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో, ఫోర్త్ సిటీకి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కడ్తాల్ మండలం దినదిన అభివృద్ధి చెందుతుంటే మండల రైతులకు ఉరితాడుగా 765 కె.వి హైటెన్షన్ విద్యుత్ లైన్ మారుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. రైతులు చేపట్టిన ఆందోళనకు పార్టీలు, సంఘాలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలంతా మద్ధతు పలుకాలని నింగ్యారి యాదగిరి కోరారు.ఈ కార్యక్రమంలో హైటెన్షన్ విద్యుత్ లైన్ బాధిత రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత సాధ్యంటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24 ): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత సాధ్యమని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ దేవి గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాన్ని దర్శించిన టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ, జగదీష్ శర్మతో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి, కార్యదర్శి గుద్దేటి మహేష్, మహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను, భీమనపల్లి దుర్గయ్య, ఎంగలి యాదగిరి, మసున గిరి, గాజుల శ్రీను, మసున మురళీధర్, ఎంగలి ప్రసాద్, ఎంగలి శ్రీధర్, రచ్చ శ్రీరాములు, గుర్రం భద్రయ్య, గుద్దేటి నిరంజన్, చిలివేరి వాసు, వనం యాదయ్య, కోట రాఘవేందర్, అప్పం శివ, చెరుకు యాదయ్య, గుద్దేటి శివ, మహిళలు భక్తులు, పద్మశాలి సంఘం నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి..

- బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయం లో మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు... రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో వార్డ్ మెంబర్ నుండి, జడ్పిటిసి వరకు అన్ని స్థానాల్లో బిజెపి అభ్యర్థులు బరిలో ఉండాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కానీ హామీల గురించి ఎండగట్టాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అనంతరం దళిత మోర్చా మండల అధ్యక్షుడిగా బెందూరు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా చలివేంద్రం మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కాటన్ పల్లి అంజిల్లయ్య, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు బృంగి హరికృష్ణ, జెమిని సూర్యకాంత్, ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, పెరమళ్ళ వెంకటేష్, బీజేపీ ఉపాధ్యాక్షులు కొండా అంజి, వెన్నచేడ్ రాజు, బిజ్జారం రామచంద్రయ్య, శాగంటి నర్సింలు, మంచమని రామకృష్ణ, బీజేపీ నాయకులు శ్రీశైలం, శక్తి కేంద్ర ఇన్చార్జి బైకాడి వెంకటేష్, గాదె రామయ్య, వెంకట్ రెడ్డి, కాటనపల్లి ప్రశాంత్, ప్రభాకర్, కృష్ణ, రాంనగర్ రమేష్, నరేష్, హనుమంతు, అంజి, ప్రవీణ్, చంద్రమౌళి, రామకృష్ణ, మొగులయ్య, శివ, పుట్టపాడు వెంకటేష్, చెక్కల లక్ష్మయ్య, సంతు, వెంకటయ్య, ఘనపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# "పరిశుభ్రమైన దమ్మాయిగూడ కోసం
# అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలి

- కమిషనర్ వెంకట్ రెడ్డి"



**కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్,24):** "ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడమే నిజమైన స్వచ్ఛతా సేవ" అని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ,.. ప్రజల సహకారమే మున్సిపాలిటీ విజయానికి మూలమని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి శుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

బుధవారం రోజు ఆయన ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం యాద్గారిపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలపై చర్చించారు. పండుగలకు ముందే సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, నూతన ఇండ్ల కోసం దరఖాస్తుల స్వీకరణపై సమీక్ష చేపట్టారు.

తరువాత ఆర్జీకే కాలనీ అహ్మద్‌గూడలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మాస్ క్లీనింగ్ చేపట్టారు. కాలనీ ప్రజలతో కలసి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డుకి ఇరువైపుల పిచ్చిమొక్కలు, పొదలు తొలగించారు.

ఈ కార్యక్రమాల్లో కమిషనర్ వెంకట్ రెడ్డితో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రాం రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# పాఠశాలలో స్కావేంజర్లకు మూడు నెలల వేతనాల విడుదల

- హర్షం వ్యక్తం చేసిన పీఆర్టీయూ కృష్ణ రెడ్డి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) :మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావేంజర్లకు మూడు నెలలకు సంబంధించిన వేతనాలను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గత ఆగస్టు నెలలో టీఎస్ పీఆర్టీయూ నేతలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్కావేంజర్లకు పెండింగ్ జీతాలను మంజూరు చేయాలని నియోజవర్గ ఎమ్మెల్యేలు, ప్రభుత్వానికి వినతులు చేశారు.ఆగస్టు 2వ తేదిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి యాలాల మండల పీఆర్టీయూ శాఖ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండలంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల్లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పోయడానికి సేవాభావంతో స్కావెంజర్లను నియమించుకున్న విషయాన్ని గుర్తుచేశారు.వారికి 3 నెలల వేతనాన్ని పాఠశాలలో మేయింటెన్స్ నుంచి చెల్లించడం జరిగిందని, 7 నెలలకు సంబంధించి గ్రాంట్ విడుదల కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ప్రభుత్వం స్కావేంజర్లకు వేతనాలు మంజూరు చేయడం పట్ల పీఆర్టీయూ నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి,యాలాల పీఆర్టీయూ తరుపున మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాములు, జి.నర్సిరెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ విడుదల
### చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24).** దోమ మండల పరిధిలోని కొండాయిపల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్ ను బుధవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కొండాయిపల్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని కలిసిన
## ట్రిపుల్ ఆర్ రోడ్డు బాధితులు...



మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని కలిసిన ట్రిపుల్ ఆర్ రోడ్డు భాదితులు.

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)** రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్డులో తమ భూములను కోల్పోతున్న బాధితులు బుధవారం పరిగి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... ఉన్న భూమి పోతే, మేము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 8 గ్రామాల్లో 365 ఎకరాల భూమి కోల్పోతున్నట్లు తెలిపారు. రేడియల్ రింగ్ రోడ్డు మాకు వద్దు అని, అన్యాయంగా మా భూములు పోతున్నాయని తమకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులతో మాట్లాడి, మా భూములు ప్రభుత్వం ఆక్రమించుకోకుండా చూడాలని బాధితులకు అండగా ఉండాలని కోరారు.

### సమాచారం ఇవ్వకుండా
## తొలగించడం సరైంది కాదు



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 24): రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇటీవలే కొడంగల్ పట్టణంలో స్మశాన వాటికలు, దర్గాను తొలగించడం సరైంది కాదని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు.

బుధవారం స్థానిక సీఐ శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. సమాచారం ఇవ్వకుండా మతపరమైన స్మశాన వాటికలు, దర్గా తొలగింపుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.ఫేరోజ్‌ఖాన్, ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, ఎండీ. ముఖీద్, అజహర్, సయ్యద్ ముస్తఫా, షేక్ ఖాలీద్, ఎండీ.ఆబీద్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు సీపీఐ(ఎం) అండ..

**• శాస్త్రీయంగా ఆర్ఆర్ఆర్ ఏరియల్ అలైన్ మెంటు ఉండాలి**

**• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ • సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రామకృష్ణ**



**పూడూర్ ,మేజర్ న్యూస్ సెప్టెంబర్(24):** ఆర్ఆర్ఆర్ మూలంగా భూమిని నష్టపోయే బాధితులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ తెలిపారు.జాతీయ రోడ్డు ప్రాజెక్టులతోపాటు ప్రాంతీయ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా భూములను కోల్పోయే పేద రైతులకు బాధితులకు అండగా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని ప్రకటించారు. బుధవారం మండల పరిధిలోని మంచన్పల్లి కంకల్, గ్రామాలలో పర్యటించే రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు భూసేకరణ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఆర్ఆర్ఆర్ట్ రోడ్డు పేద రైతుల భూముల నుండే పోవడం ఆచార్యానికి గురిచేస్తుందని అన్నారు. నవాబులు భూస్వాముల భూముల్లో ఒక సెంటు భూమి కూడా ఎందుకు పోవడం లేదు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అభివృద్ధి, ప్రాజెక్టులు పేరుతో అత్యధికంగా భూసేకరణ చేస్తున్నారని అన్నారు. జిల్లాలో 23 గ్రామాలలో భూమిని పేద రైతులు కోల్పోతున్నారని వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని తెలిపారు. ఆర్ఆర్ఆర్ ఏరియల్ ఆలైన్మెంటు శాస్త్రీయంగా జరగాలని, నిర్వాసితులకు న్యాయం జరగకుంటే ఎంతటి ఉద్యమానికైనా వెనుకడు వేయబోమని సూచించారు. రైతులు, స్థానిక పేదలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేన న్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రైతుల ప్రయోజనాల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందని తెలిపారు.

**చట్ట ప్రకారమే భూసేకరణ చేయాలని కోరారు.**

ఆర్ఆర్ఆర్తోపాటు ఇతర ప్రాజెక్టుల కోసం చట్ట ప్రకారమే భూసేకరణ చేయాలి. ప్రభుత్వ భూమిని అయినా పట్టా భూమితో సమానంగా ఖాస్తులో ఉండే రైతులకు పరిహారమివ్వాలి.

ఈ కార్యక్రమం లో రామచంద్రయ్య ,శ్రీనివాస్, జంగయ్య, చంద్రయ్య,అంజయ్య ,రవికుమార్, సర్వేశ్,వెంకటేష్, రాములు ,మల్లేశం, శివయ్య, మల్లయ్య,బాబు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య

**• ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 24)ః దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల పట్టణంలోని రచ్చబండ వద్ద కొలువుదీరిన దుర్గామాతను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పండగలను అందరు కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం మండపం వద్ద యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, గౌండ్ల జగన్గౌడ్, నడిమోళ్ల మహేందర్, ప్రవీణ్కుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్గౌడ్, నాయకులు బ్యాగరి రాములు, బ్యాగరి విజయ్, నారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత్, శ్రీనివాస్, చంటి, ప్రశాంత్చారి, భక్తులు తదితరులు ఉన్నారు.

# గంజాయి, గుడుంబా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**• ఎక్సైజ్ సీఐ సహదేవుడు**



మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్24):మోమిన్ పేట్ ఎస్ ఎస్ ఓ టీమ్ ఆధ్వర్యంలో, బుధవారం ఎస్ ఎస్ ఓ వికారాబాద్ ఎస్ హెచ్ ఓ తాండూర్ డిటిఎఫ్ వికారాబాద్ టీం ల మోమిన్ పేట్ మండల పరిధిలోని పల్లెగుట్ట తండా, ఇ ర్రా చిట్టెంపల్లి తాండ ,మర్పల్లి మండల్ షాపూర్ తండా, దామస్తపూర్ తండాలలో అసిస్టెంట్ ప్రోహిబీషన్ హ్యాండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలోగుడుంబా దాడులు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ సహదేవుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇట్టి గుడుంబా దాడులలో ఎటువంటి గుడుంబా మరియు తయారీ పదార్థాలు లభ్యం కాలేదని సూచించారు. తర్వాత గంజాయి మరియు మత్తు పదార్థాల పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందని సూచించారు . గంజాయి మరియు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. "గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరం. ఒక వ్యక్తి మాత్రమే కాదు, కుటుంబం మరియు సమాజం మొత్తాన్ని దెబ్బతీసే స్థాయికి మత్తు వ్యసనాలు దారితీస్తాయని సూచించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ' డ్రగ్స్ గంజాయి ' అనే నినాదాన్నికి జీవితంలో దూరం ఉండాలని తెలిపారు.

మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, మత్తు వ్యసనాల నుండి దూరంగా ఉండే మార్గాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.

"ఎవరైనా అక్రమంగా గంజాయి లేదా మత్తు పదార్థాల రవాణా, విక్రయం గమనించిన వెంటనే ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ లేదా సమీప పోలీసు స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత భవిష్యత్తు రక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిటిఎఫ్ ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, తాండూర్ ఎస్సై నిజాముద్దీన్ ,వికారాబాద్ ఎస్సై శ్రీనివాస్, ఎక్సైజ్ సిబ్బంది, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృత్తికి కృషి చేస్తా ...

**• అవేర్ సంస్థల చైర్మన్ మాదవన్**



**కందుకూరు, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 24):** గ్రంథాలయాలు విద్యానిలయాలని గ్రంథాలయ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని అవేర్ సంస్థల చైర్మన్ మాధవన్ జీ తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తూర్లో ఆవేర్ మాధవన్జీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉతచి వైద్యాన్ని సందర్శించిన ఆయన సామాజిక గ్రంథాలయాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామీణ ప్రాంతంలో చక్కని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగ యువతియువకులకు గ్రంథాలయం ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, చైర్మన్ టి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఏ.శ్రీనివాస్, సలహాదారు ఎల్.శేఖర్, సభ్యులు కె.రాజేష్,గ్రామ పెద్దలు పెంటయ్య, టి.నర్సింహ, పి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి.విద్యార్థుల కలలకు రెక్కలు

**• అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి సీట్లు 500కి పెంపు**

**• నవంబర్ 19 వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలి**

**: జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్కుమార్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 24):

తెలంగాణ ప్రభుత్వం ఎస్.సి. విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యా అవకాశాలను విస్తృతం చేస్తూ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో సీట్ల సంఖ్యను 210 నుంచి 500కి పెంచింది. ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను కొనసాగించేం దుకు ఆర్థిక సహాయం పొందనున్నారు.

బుధవారం ఒక ప్రకటనలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్కుమార్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అర్హులైన అభ్యర్థులు 2025 నవంబర్ 19 వరకు ఇ–పాస్ వెబ్సైట్ https://www.tgepass.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన పత్రాలను సమయానికి సమర్పించడం ద్వారా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.

# డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**దోమ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):** దోమ మండల పరిధిలోని కొండాయి పల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పార్టీ నాయకులత, అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ చైర్మన్ లు,మాజీ కౌన్సిలర్స్,సీనియర్ నాయకులు, కొండాయిపల్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట హెడ్కానిస్టేబుల్ రాములుకు సేవా పథకం



సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా సేవా పథకం అందుకుంటున్న హెడ్కానిస్టేబుల్ రాములు

**కేశంపేట, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 24):** విధుల్లో అంకితభావంతో పనిచేసిన కేశంపేట హెడ్కానిస్టేబుల్ ఎం.కె.సి రాములుకు బుధవారం గచ్చిబౌలి సైబరాబాద్ కమీషనరేట్లో కమీషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. సేవా పథకంతో పాటు 20 వేల రూపాయల నగదు బహుమతిని కూడా అందజేశారు. సేవా పథకం అందుకున్న రాములును సీఐ నరహరి, ఎస్ఐ రాజ్కుమార్లతో పాటు సిబ్బంది అభినందించారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల

## చేసిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.

**దోమ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 24):**
దోమ మండలపరిధిలోని కొండాయిపల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బుధవారం రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అంబేద్కర్ వాది కడుమూరి ఆనందం,జిల్లా తాలూకా అంబేద్కర్ నాయకులు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.





# మెడిసిటీ హాస్పిటల్ - సనాతన జీవన్ ట్రస్టుల మధ్య ప్రత్యేక ఒప్పందం

**▸▸ సాంప్రదాయ వైద్య విజ్ఞానం ▸▸ ఆధునిక వైద్య పరిశోధనల మేళవింపుతో సంపూర్ణ ఆరోగ్య విధానాల రూపకల్పన**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 24):**
వైద్య పరిశోధన మరియు విద్యా రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించిన మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (మేడ్చల్), సాంప్రదాయ భారతీయ వైద్య విజ్ఞానంలో ఖ్యాతి గడించిన సనాతన జీవన్ ట్రస్టు (చీరాల)తో కలిసి పని చేయాలని నిర్ణయించాయి. ఈ క్రమంలో రెండు సంస్థలు ఆధునిక వైద్య పరిశోధనలలో సాంప్రదాయ భారతీయ వైద్య విజ్ఞానాన్ని సమన్వయం చేసి సంపూర్ణ ఆరోగ్య విధానాల రూపకల్పనకు కృషి చేయనున్నాయి. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందం పై రెండు సంస్థలు బుధవారం సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ప్రెసిడెంట్, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మాట్లాడుతూ, “ఈ ఒప్పందం క్రింద అల్లోపతి వైద్య పరిశోధనలో మెడిసిటీ అనుభవాన్ని, సనాతన జీవన్ ట్రస్టు సాంప్రదాయ వైద్య పరిశోధన అనుభవాన్ని మేళవించి ప్రత్యేక పరిశోధనలు చేపడతాం. ఇరు పద్ధతులలోని ఉత్తమ అంశాలను గుర్తించి రోగులకు సమగ్ర వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తాం” అని తెలిపారు.డా. కల్పనకు ఘనమైన గౌరవం డా. యస్.కె. ఘాయి బండారి అవార్డు అందుకున్న మెడిసిటీ గైనకాలజీ



విభాగం హెఓడి ఒబ్స్టెట్రిక్స్ మరియు గైనకాలజీలో వ్యాధి నివారణ అంశంపై పరిశోధన చేసినందుకు మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గైనకాలజీ విభాగం హెఓడి డా. కల్పనకు ప్రఖ్యాత డా. యస్.కె. ఘాయి బండారి అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతాల మహిళలలో సర్వికల్ (గర్భాశయ) క్యాన్సర్‌ను గుర్తించేందుకు అవసరమైన పాప్ స్మియర్ పరీక్ష కోసం ఇంటి వద్దనే స్వాబ్ సాంపిల్ సేకరణ ఆమోదయోగ్యత, సాధ్యాసాధ్యాలపై సమర్పించిన పరిశోధనా పత్రానికి ఈ అవార్డు అందించారు.

# అన్నపూర్ణ దేవిగా అవతారంలో దుర్గ భవాని మాత

కీసర,మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 24):
కీసర గ్రామ కల్యాణ మండపంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా భవాని అమ్మవారు 3వరోజు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి విగ్రహంను నవరాత్రత్రోత్సవల్లో భాగంగా దాతగా ముందుకువచ్చిన కానుకుర్తి కృష్ణ బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం పర్యవేక్షకులు బెలిదే రమేష్ గుప్త సౌజన్యంలో గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ రాత్రుల్లో భాగంగా కీసర కల్యాణ మండపంలోని అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని గ్రామ పురోహితులు బబ్లు తెలియచేశారు. సుమారు పది సంవత్సరాల నుండి కీసరలో శ్రీ దుర్గా భవాని నవరాత్రోత్సవాల కార్యక్రమం నిర్వహించడం



జరుగుతుందన్నారు.

**భక్తులకు అన్న ప్రసాద వితరణ...**
3వ రోజు అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగంగా కీసర గ్రామస్థులు సింగోజి నర్సింహ చారి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.







**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 24):**
మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు చామకూర భద్రారెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మాజీ ఎంపీపీ, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు ఆయనను నగరంలోని నివాసంలో కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ కలిసిన బిఆర్ఎస్ యువజన నాయకుడు

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 24):
ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ ను కలిసిన లింగాపూర్ బి ఆర్ ఎస్ యువజన నాయకుడు నందు. కమిషనర్ స్వామి నాయక్ ను కలిసి శాలువాతో సన్మానించి వారికి పూల బొకేనే అందించడం



జరిగింది. లింగాపూర్ గ్రామంలో గల ప్రధాన సమస్య అయిన వాగుపై ఎన్నో సంవత్సరాలనుండి లింగాపూర్ గ్రామస్తులు వర్షాకాలం వచ్చిందంటే భారీ వర్షాల వల్ల లింగాపూర్ వాగు పుంగిపుర్లుతుంది గ్రామంలోని ప్రజలు రాకపోకలు నిలిచిపోతున్నాయి.
దీనివల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అత్యవసర సమయం వచ్చినప్పుడు వేరే గ్రామాల గుండా ప్రయాణించవలసి వస్తుంది,కావున వంతెన నిర్మించాలని గ్రామస్తులు అందరి తరపున కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు.

## సత్యసాయి కాలనీలో అన్నపూర్ణ అలంకార దర్శనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ సత్యసాయి హౌసింగ్ కాలనీలో విశ్వగురు విద్యా పీఠం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం దుర్గాదేవి మండపంలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు విక్రమ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, రామగుండం మాజీ జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, గొంగళ్ళ మహేష్, బీజేపీ పార్టీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ కపర్తి ప్రశాంత్ సాహితి దంపతులు మహా అన్నదానం నిర్వహించారు. విశ్వగురు విద్యా పీఠం కమిటీ అధ్యక్షుడు కోన మల్లేష్ అతిథులకు, అన్నదాతలకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ గిరి వర్మ, సభ్యులు సోమ నర్సయ్య, పొడుగు నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, మహేష్, విక్రమ్ గౌడ్, కుకూట్ల రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కపల్లిలో అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గామాత మాలధారణ భక్తులు, ఉత్సవకమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 22న ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మూడోరోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారిని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు, మాలధారణ భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి దీక్షాధారణ భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు, నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, సిరుసవాడ శ్రీనివాస్ ప్రజాపతి, యాచారపు రాములు, ఏర్పుల శివలింగం , యాచారపు శంకర్‌గౌడ్, దీక్షా భక్తులు యాచారపు కాటంరాజు గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు బిక్కుగౌడ్, మురుపోజు ఐశ్వర్ చారి, యాచారపు సందీప్‌గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్ గౌడ్, యాచారపు సిద్దు గౌడ్, యాచారపు మణికంఠ గౌడ్, మొకురాల శివచారి తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా, బుధవారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకల్లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యేలిమిటి అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్, మంకాల భాస్కర్, కుమ్మరి చెన్నయ్య, భాను ప్రసాద్, ఇసంపల్లి రాజు, ఆదిలా రజనీకాంత్, కుమార్, సాగర్ పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో మహాశ్రీ ఫ్యాషన్ సిల్క్స్ షోరూం ప్రారంభం

-"ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు, మాజీ మేయర్"

-"యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు"





బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్‌పేట్ గ్రామంలో మహాశ్రీ ఫ్యాషన్ సిల్క్స్ కొత్త షోరూం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు తోపాటు కార్పొరేషన్ మాజీ మేయర్ చిగుంత పారిజాత నరసింహారెడ్డి హాజరై రిబ్బన్ కత్తిరించి షోరూం ప్రారంభించారు. వారు అనంతరం యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈలి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు, మాజీ సర్పంచ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, చిత్రం శ్రీనివాస్, దేశపాక జగన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు లాలా సందీప్, ప్రధాన కార్యదర్శి కొంచెం మురళీధర్ రెడ్డి, అంకంగారి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. లిఅదేవిధంగా కార్పొరేషన్ బిజెపి ఉపాధ్యక్షులు సైదులు, బంగారు ఈశ్వర్, జి. మల్లేష్, బంగారు సురేష్, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, మోర మహేందర్, ఉపాధ్యక్షులు విజయేందర్, శ్రీనివాస్, గిరి, బంటి మరియు ఇతర పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. షాపింగ్ యజమాన్యం మూర్తి, రోహిత్, పూజిత్, చైతన్య, లు విచ్చేసిన అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ : సీఐ కె.సీతారం



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): సీసీ కెమెరాలతో ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడుతాయని కందుకూరు సీఐ కె.సీతారం అన్నారు. బుధవారం మండలంలోని మాల గూడూరులో ఆంజనేయులు, సత్తయ్య ఆధ్వర్యంలో 10 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ...ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరస్తులను గుర్తించడంలో ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. నేర నియంత్రణ,సైబర్‌క్రైమ్,మాదక ద్రవ్యాల వినియోగం వంటి వాటిపై యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మల్లేష్, మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా జ్ఞానసరస్వతి మాత



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్24): యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి జ్ఞాన సరస్వతి ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు పురస్క రించుకొని సరస్వతి మాత అన్న పూర్ణ దేవిగా కొలువుదీరింది. బుధవారం అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి పూజించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష కార్యక్రమం నిర్వహించారు. నందినాథ క్షేత్రం, చుట్టుపక్కన గ్రామాలు, హైదరాబాద్, నల్గొండ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 200 మంది మాతృమూర్తులతో సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, అన్న పూజ, కుంకుమార్చణ తో పాటు అమ్మవారి అఖండ హారతి, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సదా వెంకట్ రెడ్డి , రాఘ వేంద్ర శార్మ, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అంజయ్యగుప్త, వ్యాన్నవాడ శివ కుమార్ రెడ్డి, రుద్రమ, అనిత, రజిత, వీణా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీ ఓ 60 వెంటనే రద్దు చేయాలి

### వ్యక్తిగత ఇంచార్జి నిర్ణయం వెనక్కి తీసుకోవాలి - మత్స్యకారుల సంఘం డిమాండ్





యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు వ్యక్తిగత ఇంచార్జిల నియామకాల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని టీయంయంఎస్ నాయకత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ జిల్లా అధికారులను బుధవారం జిల్లా మత్స్యకారులు కలిసి జీ ఓ 60 రద్దు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీ యం యం ఎస్ రంగారెడ్డి జిల్లా, యాచారం మండల అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా వ్యక్తిగత ఇంచార్జిల నియామకాల నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని, సహకార సంఘాల చట్ట ప్రకారం ఎన్నికల ద్వారా ఇంచార్జి ల నియామకం జరపాలని డిమాండ్ చేశారు. జీ ఓ 60 ద్వారా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు వ్యక్తిగత ఇంచార్జిలను నియమించబోతుందని, వెంటనే జీ ఓ 60 రద్దు చేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లాలో 200 పైగా మత్స్య సహకార సంఘాలు ఉన్నాయని, సెప్టెంబర్ నెల పూర్తి కావస్తున్నా, చెరువుల నుండి గంగమ్మ తల్లి పొంగి పొర్లుతున్నా, ఉచిత చేప పిల్లల పంపిణీ నేటికీ జరగలేదని ఆరోపించారు. టెండర్లు రాలేదన్న సాకుతో ఉచిత చేప పిల్లల పంపిణీ నిలిపివేయడం కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. గత పదేళ్ళుగా ఉచిత చేప పిల్లల పంపిణీ సాఫీగా కొనసాగిందని, మత్స్యకారులు చేపపిల్లల కోసం ఎదురుచూస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వం పంపిణీ ప్రారంభించి, తమను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షుడు తలారి సతీష్ చంద్ర, కందుకూరు అధ్యక్షుడు పులగజుల లింగం, ప్రధాన కార్యదర్శి ఉదయ్, పులగజుల పాండు, ఎఫ్ సీ ఎస్ నేదునూర్ అధ్యక్షుడు లక్ష్మణ్, మిరఖాన్ పేట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరి దేవి అవతారమెత్తిన భవాని మాత



**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 24):**
మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రులో భాగంగా బుదవారం తుల్జా భవాన్ని మాతకు పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని శాకంబరి దేవి అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. పది సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం పెద్దేముల్‌తండా తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు ,భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు, నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు. 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు. అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన ఈ కార్యక్రమంలో పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వచ్చని రాజు పంతులు తెలియచేశారు.

# గాయత్రి ఆలయంలో స్వామిజీ ప్రత్యేక దర్శనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల భాగంగా నవచండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత భక్తులను ఉద్దేశించి స్వామిజీ మాట్లాడుతూ%ౌ%మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే నిజమైన దేవతలు. వారిని దైవస్వరూపంగా భావించి గౌరవించాలి.



ఎన్ని పుణ్యక్షేత్రాలు తిరిగినా తల్లిదండ్రుల పట్ల గౌరవం లేకుంటే ఆ క్షేత్రయాత్రలన్నీ వ్యర్థమే అని సందేశం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, ఆలయ ట్రస్ట్ సభ్యులు బోయపల్లి కొండల్ రెడ్డి, నాబోతు సిద్దిరాములు గుప్తా, పానుగంటి నర్సింహా రావు, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు, ప్రసాద్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మద్ గూడ అర్జీకే కాలనీలో కార్డెన్ సెర్చ్

**50 బైకులు, ఒక్క కారు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్న కీసర పోలీసులు**



కీసర,మేజర్‌న్యూస్,(సెప్టెంబరు24): దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిదిలోని అహ్మద్ గూడ అర్జీకే కాలనీలో కీసర పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి సౌజన్యంలో కీసర పోలీసులు చేసిన కార్డెన్ సెర్చ్ లో ఎలాంటి ఆధారాలు లేని సుమారు 50 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక్క కారు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నలుగురు పాత నేరస్థులను గుర్తించారు. ఈ సంధర్బంగా మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం అంటే మన మధ్య మంచి వారు ఉన్నారా లేదా చెడ్డ వారు ఉన్నారా అని తెలుసుకోవడమే అన్నారు. మేము స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి సరియైన పత్రాలు పోలీస్ స్టేషన్లో చూయించి తమ తమ వాహనాలు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో కుషాయిగూడ ఎసిపి వెంకట్ రెడ్డి, కీసర సిఐ ఆంజనేయులు పలువురు సి ఐ లు, ఎస్ ఐలు పోలీస్ బృందం పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు జగనమ్మ

**దోమ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 24):**
దోమ మండలపరిధిలోని మోత్కూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో బాలింతలు గర్భిణులు చిన్నారులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. అలాగేబతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మలకు పూజలు చేసి ఆట పాటలతో బతుకమ్మని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సువర్ణ, మైబమ్మ, కిష్టమ్మ, దేవి, కవిత,ఆయలు మంజుల, బుచ్చమ్మ పాల్గొన్నారు.



**మేడ్చల్ లిక్కర్ డిపోలో డ్రైవర్లు, హమాలీలు, ఇతర కార్మికుల కోసం**

# ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్,24)::
మేడ్చల్ లిక్కర్ డిపోలో డ్రైవర్లు, హమాలీలు, ఇతర కార్మికుల కోసం బుధవారం ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. పేర్నాడ్ రికార్డ్ ఇండియా, విజన్ స్ప్రింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది.
డిపో చీఫ్ మేనేజర్ ఎం. కాశీనాథ్ శిబిరాన్ని ప్రారంభించి, కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. డిపోలో పనిచేస్తున్న సుమారు 70 మందికి పైగా సిబ్బందికి ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ జి. మురళి, ఎక్సైజ్ సూపర్‌వైజర్ శ్రావన్ కుమార్, సరిధి, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత సేవలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముగులప్ప

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన దంపతులు**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24 ):**
యలాల్ మండలం పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పరి మొగులప్ప నిర్వహించారు. బుధవారం ఉదయం నిర్వహించిన పూజ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులతో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిష్టించిన దుర్గామాతను తాండూరు మార్కెట్ కమిటి డైరెక్టర్ మొగులప్ప కుటుంబం సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వేదమంత్రోచ్చరణల మధ్య దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దుర్గామాత శరన్నవ రాత్రులను ప్రజలంతా భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని అన్నారు.

# డా.అక్కినేని పురస్కారాలు ప్రదానం : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.అక్కినేని 101 వ జయంతి వేడుకలు త్యాగరాయగానసభలో జరిగాయి. రేలంగి నర్సిహారావు సినీ దర్శకులు,డా.జుర్రు చెన్నయ్య పరిపాలనరంగం తెలంగాణ సారస్వత పరిషత్,పొత్తూరి సుబ్బారావు సాహితీకిరణం సంపాదకులు, బొప్పన నరసింహారావు (బుజ్జి)కళావిపంచి అధ్యక్షులు,డి.తిరుమల్వేరరావు ఆరాధన ఆర్ట్స్ అధ్యక్షులు,ఏవీఎన్‌ఆర్‌ఎల్ కామేశ్వరరావు విద్యారంగం,కన్నెగంటి అనసూయ సాహిత్య రంగం, డా.వి.సంపత్‌కుమార్ వైద్యరంగం, రామరాజు లక్ష్మీ శ్రీనివాస్ సంగీతం, అడ్డ రాంబాబు సినీ పాత్రికేయం -డా.అక్కినేని పురస్కారాలను అందుకున్నారు. వీరిని సంస్థ ఘనంగా సత్కరించింది. డా.కేవీ రమణాచారి రిటైర్డ్ ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆరాధన అధ్యక్షులు లోకం కృష్ణయ్య సీనియర్ జర్నలిస్టు, గిడుగు కాంతికృష్ణ -అతిథులుగా హాజరయ్యారు. పి.మోహన్‌కుమార్ గాంధీ వ్యాఖ్యానం అందించారు.

# సామాజిక తెలంగాణే లక్ష్యం

▶▶ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ▶▶ తెలంగాణ జాగృతి చేరిన కప్పాటి పాండురంగారెడ్డి,నాయకులు

▶▶ కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు




కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ ): ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అది కారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆద్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు.వారికి జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు.కప్పాటి పాండు రంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ... మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధనకోసం అలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్, కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అమ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు.

# హలో జర్నలిస్టు... చలో కందుకూర్



▶▶ "సంఘటీతంగా ఉందాం..ఐకమత్యాన్ని చాటుదాం.."

▶▶ "జర్నలిస్టుల ఐక్యతే శక్తి - కామల్ల ఆంజనేయులు"

▶▶ "26న కందుకూరులో జరగనున్న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ విజయవంతం చేయాలి"

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):సంఘటితంగా ఉందాం.. ఐకమత్యాన్ని చాటుదాం. జర్నలిస్టుల మహాసభకు చలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఈనెల 26న జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా మూడో మహాసభను విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు డి.రాందాస్‌తో కలిసి బాలాపూర్ చౌరస్తా సమీపంలోని ఓ హెూటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ సంక్షేమ పథకాలు, వృత్తి నైతిక విలువల పరిరక్షణలపై ఈ మహాసభ చర్చకు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల భద్రతా హక్కులు, వేతనాల సమర్థత, ఉద్యోగ భద్రత, నైతిక విలువలు, సమాజంపై బాధ్యతలు తదితర అంశాలపై మహాసభలో స్పష్టమైన చర్చలు జరగనున్నాయని చెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఉద్యోగ భద్రత కార్డులు వంటి డిమాండ్ల సాధన దిశగా మహాసభ ముందడుగు వేస్తుందని వివరించారు.హలో జర్నలిస్టు%ా% చలో కందుకూరు" అంటూ పిలుపునిచ్చిన కామల్ల ఆంజనేయులు.. సంఘటితంగా ఉండి ఐక్యతను చాటుకోవడమే జర్నలిస్టుల అసలైన శక్తి అని స్పష్టం చేశారు. మహాసభలో పాల్గొని జర్నలిస్టులు ఏకమై మాట్లాడితే, వృత్తి భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బత్తిని గణేష్, జెల్ల జంగయ్య, గణేష్, మోహన్, రవి, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజిఆర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలు

"త్వరలో పరిష్కారం.. కాలనీవాసులకు హామీ ఇచ్చిన డి.ఈ. వెంకన్న"

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): ఏజిఆర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, కాలనీవాసుల సమస్యలను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు, హామీ ఇచ్చిన కార్పొరేషన్ డి. ఈ వెంకన్న తో పాటు మాజీ కార్పొరేటర్ స్వప్న జంగారెడ్డి ఉన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏజిఆర్, బాలాజీ నగర్, శాంతినగర్ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డి.ఈ. వెంకన్న తోపాటు మాజీ ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు.బుధవారం ఆయన మాజీ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, ఏ.ఈ. హరీష్‌తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ఇబ్బందులను వివరించారు. ప్రతిరోజూ ఏజిఆర్ కాలనీలో డ్రైనేజీ నీరు పొంగిపోవడంతో జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బి ఎం సి డి.ఈ. వెంకన్న మాట్లాడుతూ...కాలనీల్లో గతంలో వేసిన పాత పైపులైన్ల కారణంగానే తరచూ డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యను కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లి ఎస్టిమేషన్ వేయించి




త్వరగా పూర్తి చేస్తాం. ఎక్కడైతే సమస్య ఎక్కువగా ఉందో అక్కడ పాత పైపులు తొలగించి కొత్త పైపులైన్లు వేయడానికి చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు.అదేవిధంగా డ్రైనేజీ పొంగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండి క్లీన్ చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కంభాళపల్లి ప్రమోద్ కుమార్, సంతోష్, రామ్ మోహన్ రెడ్డి, రామకృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:24): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు మాజీ ఎస్ ఎం సి. చైర్మెన్ ఏ. కే. నర్సింలు గౌడ్ పాఠశాలకు రెండు సి సి కేమారాలను తన స్వంత డబ్బుతో కర్చు తో అమర్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్. ఐ. వెంకటేశ్, కానిస్టేబుల్ రఫీక్, ప్రస్తుత ఎస్ . ఎం. సి. చైర్మెన్. ఆజ్మరి, ఆటో చోటేమియా, బొడ ము పాటి అనంతయ్య గౌడ్, తదితరులు

## చౌదరి గూడెంలో ఘనంగా బతుకమ్మ పండుగ

- జిల్లా బిసి సేన మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి పేట జయ శ్రీకాంత్, మండల బిసి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య - ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు బర్కా కృష్ణ

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:24): బుధవారం నాడు మండల కేంద్రము లో బి సి సేన మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్, చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ కార్యక్రమం విజయవంతం అయిందని అమే తెలిపారు. జయ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ ఆట పాటలలో తమ తమ ప్రతిభను గుర్తించి వారికి బహుమతులు ప్రదానం చేస్తామని అమే తెలిపారు. బార్కా కృష్ణ మాట్లాడుతూ ఎవ్వరూ మంచిగా అట పాట పాడిన వారికి బహుమతులు ప్రదానం చేస్తే ఆ మని ఆయన అన్నారు. మొదటి బహుమతి గ్రహీతలు ముస్తిపల్లి మహిళలు గెలుపొందారు. రెండో బహుమతి జిల్లేడు మహిళలు, మూడో బహుమతి చౌదరి గూడెం మహిళలు గెలుపొందారు. ఈ బహుమతులు అందించిన జిల్లేడు గ్రామానికి చెందిన బెక్కాం శశిధర్, జిల్లేడు గ్రామ వాసి పొట్టి శ్రీనివాస్ ఎన్ ఆర్ ఐ గార్లు తమ వంతు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నిగ్రామాల బి సి సేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఆకట్టుకున్న అన్నపూర్ణ అష్టకం ప్రవచన సప్తాహం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం బిఎన్‌రెడ్డినగర్‌లో వనస్థలిపురం భక్త సమాజం వారు శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం రెండవ రోజు అన్నమరాజు ప్రభాకర్‌రావుచే అన్నపూర్ణ అష్టకం ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్యవర్గ సభ్యులు, మహిళా భక్తులు ప్రవచనాన్ని తిలకించి ఆనందించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన సభ్యులు సిహెచ్ మంగపతిరావు ప్రవచన కర్తను సభకు పరిచయం చేస్తు పద్య బంధకవి, సాహితీ వేత్తని అనేక ఆధ్యాత్మిక పుస్తకాలు రచించి, విశ్లేషించిన అనుభవజ్ఞులని తెలిపారు. అటువంటి వారి ప్రవచనం ఆలయంలో నిర్వహించడం భక్తులందరికి ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు ఈ నవరాత్రల్లో అన్నపూర్ణ అష్టకం విని తరించాలన్నారు. అన్నమరాజు ప్రభాకర్‌రావు తన ప్రవచనంతో భక్తులను ఆలరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు ముందుగా ప్రవచన కర్తను పూల మాలతో సత్కరించారు. వనస్థలిపురం భక్త సమాజం వారు తమకు అవకాశం ఇచ్చి అన్ని ప్రవచనాలు నిర్వహిస్తున్న దేవాలయ కార్యవర్గ సభ్యులకు, భక్తులకు సిహెచ్‌విఆర్‌కె మూర్తి, ధర్మాచార్య సుగ్గుణ శ్రీ రాములు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా రాజరాజేశ్వర పీఠం అధిపతులు మెళ్లూరి నవీన్‌శర్మ, కాలనీ యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.